# రెడ్డొచ్చె రెడ్డొచ్చె రెడ్డొచ్చె నమ్మో

**శ్రీ సురవరం ప్రతాపరెడ్డి గారి ఆంధ్రుల సాంఘిక చరిత్రము పుస్తకములో రెడ్డిరాజుల కాలం నాటి ప్రజాజీవితాన్ని వివరిస్తున్న ఒక మంచి జానపదం చూడండి**

రెడ్డొచ్చె రెడ్డొచ్చె రెడ్డొచ్చె నమ్మో
వీరభద్రారెడ్డి విచ్చేసె నమ్మో
ప్రొద్దున్నె మారెడ్డి పౌరకూడిపించు
నిలువెల్ల నడివీధి నీరు జల్లించు
సందుగొందులలోన సాంపు పోయించి
చేకట్ల పసుపుకుంకుమలు పూయించు
రంగవల్లుల నూరు రాణింపజేయు
తోరణా పంక్తుల తులకింపజేయు
దివ్వెలను వెలిగించు దివ్యమార్గాలా
మాపెల్లి పాలించు మంచి మార్గాలా
ఎండలకు పందిళ్ళు వేయించుతాడూ
పొందుగా మారేళ్ళు పోయించుతాడూ
ఊరి బావులలోన ఉప్పు సున్నాలా
పెదజల్లు నేటేట నిండుపున్నానా ॥ రెడ్డొచ్చె ॥